News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :138 | ఖమ్మం | శనివారం, జూన్ 27, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఊహాకందని విషాదం

## వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం!

- వెనిజులాలో శక్తివంతమైన భూకంపాలు
- రాజధాని కారకాస్‌లో భారీ విధ్వంసం
- కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ చర్యలు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం

లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉ పసంహరించుకున్నారు.



లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు వివరాలు 2లో..



### 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

- క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య
- ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ
- భవన శిథిలాల కింద అనేక మంది!?
- వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
- సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు

వివరాలు 2లో..

## తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం



తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని వివరాలు 2లో..

## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- సిఎంఓ నుంచి అజిత్ రెడ్డి ఔట్
- కొత్తగా ఇన్వెస్ట్ తెలంగాణ సివివోగా నియామకం
- సిఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- జిఏడి ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్



తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను

వివరాలు 2లో..

## ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
- ప్రజల జీవన ప్రమాణాల పెంపు
- డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
- డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వివరాలు 2లో..

2047 నాటికి మాదకద్రవ్య రహిత భారత్..

# సాధనే లక్ష్యం

డ్రగ్స్ ఫ్రీ భారత్ లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలి

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపు



వచ్చే 2047 నాటికి మాదక ద్రవ్య రహిత భారత్ (డ్రగ్స్ ఫ్రీ భారత్) సాధనే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు నిచ్చారు.శుక్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,పోలీసు ఉన్నతాధికారులు,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర విభాగాల అధికారులతో నార్కో కోఆర్డినేషన్ పై వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివరాలు 2లో..

### డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి
ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వివరాలు 2లో..

### సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రస్తావించిన ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ వివరాలు 2లో..



తులం బంగారాం కాదు..

# ఇనుము కూడా ఇవ్వలే

## కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విసుర్లు

ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా పరిగిలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా పథకాలేవీ తేలేదన్నారు. రూ.12వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని.. విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన రేవంత్.. కనీసం లక్షాధికారులను చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వదని ఎద్దేవా చేశారు.

### మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు వర్తించవు

ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనవి
సంచలన తీర్పు వెల్లడించిన మద్రాస్ హైకోర్టు

మతం మార్పిడులు, రిజర్వేషన్ల ప్రయోజనాలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఇతర వెనుకబడిన వర్గాల నుండి ఇస్లాం మతంలోకి మారిన వారికి "వెనుకబడిన తరగతి ముస్లిం" కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ పూర్తిగా కొట్టివేసింది. 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం... వెనుకబడిన తరగతి ), అత్యంత వెనుకబడిన తరగతి , వివరాలు 2లో..



## వెనిజువెలా విలయం !

పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జాపన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది.ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

## తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిందే

### లేకుంటే మరో ముల్కీ ఉద్యమం తప్పదు
### మాజీ ఉద్యోగ సంఘాల నేత దేవీప్రసాద్ హెచ్చరిక

తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని బిఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్ అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మరోసారి ముల్కీ ఉద్యమం వచ్చే అవకాశముందని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత భుజంగ రావు , టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ , బీసీ కమిషన్ మాజీ సభ్యురాలు ఉపేంద్ర చారితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ కొత్తకొత్త నిబంధనలు తీసుకు రావడం వల్ల తెలంగాణ యువతకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 3 యేండ్లు తెలంగాణ రాష్ట్రంలో బీటెక్ ః బిఃఇఃర చదివితే స్థానికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణలో బీటె క్వార్టి చేసిన ఇతర రాష్ట్రాల వారు మొత్తం స్థానికులుగానే



భావించాల్సి వస్తుందని వెల్లడించారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన పల్లా నిషాంత్ కేసు తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుందన్నారు. తీర్పు ఇచ్చిన జడ్జిని తప్పు పట్టడం లేదని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన వాదనలు వినిపించడంలో విఫలం చెందడం వల్లే సమస్య వస్తుందని వివరించారు. సాంకేతక సమస్యలతో ఆదిలాబాద్ కొమరం భీం జిల్లా లాంటి ప్రాంతాల నిరుద్యోగులు ఉద్యోగాలు పొందలేక పోయారని వెల్లడించారు. ఈ అంశాలను గమనించి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా కేసీఆర్ కృషి చేశారని , 1 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు తెలంగాణలో చదువుకున్న వారిని స్థానికులుగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లో చదివితే స్థానికులుగా గుర్తించడం లేదని పేర్కొన్నారు. స్థానిక అంశం తెలంగాణలో మళ్లీ అలజడులు జరిగేలా ఉందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన రీతిలో కౌంటర్ దాఖలు చేయలేదని, జీఏడీ అధికారులు, చీఫ్ సెక్రటరీ సమావేశం నిర్వహించి దీని పై న్యాయ పోరాటం చేయాలని సూచించారు. లేకపోతే ముల్కీ రూల్ ఉద్యమం మళ్లీ వచ్చే అవకాశం ఉందని జోయం చెప్పారు. తెలంగాణ ఉద్యోగులకు బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బీమా పథక సదుపాయం ఇప్పటికే ఉందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని ఎంతో ఆశతో ఎదురుచూశారని, సీఎం వారిని నిరాశపరిచారని తెలిపారు. ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, సీపీఎస్ గురించి మాట్లాడనే లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా ఉంటుందా , కనుమరుగు అవుతుందో అనుమానం కలుగుతుందని బీఆర్ఎస్ నాయకుడు భుజంగ రావు తెలిపారు. నాడు కేసీఆర్ విద్యా అవకాశాలు మెరుగు పరురగా రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

# ఊహాకందని విషాదం

మొదటిపేజీ తరువాయి..

రించుకున్నారు.రాజధాని కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలలో అనేక భవనాలు కూలిపోయినట్లు నివేదికలు వెలువడ్డాయి.



సహాయక బృందాలు వెంటనే రెస్క్యూ, పునరావాస చర్యలను ప్రారంభించాయి. చకావో ప్రాంతం నుంచి కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీశారు.ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడినట్లు నిర్ధారించారు. పదిహేను మంది ఇంకా గల్లంతయ్యారు. స్థానిక అధికారులు సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అంతర్జాతీయ సహాయం కోరతామని అన్నారు.యుఎస్ జియోలాజికల్ సర్వే తన ప్రాథమిక అంచనాలో, విస్తృత ప్రాణనష్టం, అపారమైన విధ్వంసం సంభవించవచ్చని పేర్కొంది. మృతుల సంఖ్య లక్ష వరకు ఉండవచ్చని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే, మొత్తం మరణాలు, గాయపడిన వారి సంఖ్యను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు.ముందస్తు జాగ్రత్త చర్యగా మైకేటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. పలు పాఠశాలలను మూసివేశారు. అయితే, చమురు ఉత్పత్తికి గానీ, ఇంధన మౌలిక సదుపాయాలకు గానీ పెద్ద నష్టం జరిగినట్లు నిర్ధారణ కాలేదు.వెనిజులా కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే చోట ఉంది, అందువల్ల అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ఏడాదిలో ఒకసారైనా పెద్ద భూకంపం సంభవించే ప్రమాదం ఉంది.మార్చి 26, 1812న, కారకాస్, మెరిడాలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ సమయంలో వెనిజులా స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. ఖూ+ూ ప్రకారం, ఈ భూకంపంలో సుమారు 30 వేల మంది మరణించారు. దేశ చరిత్రలోనే అత్యంత వినాశకరమైన భూకంపంగా దీనిని పరిగణిస్తారు.1967 జూలై 29న కారకాస్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. దాదాపు 200 నుంచి 300 మంది మరణించారు. దీని తర్వాత, దేశంలో భవన నిర్మాణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.

## 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

- క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య
- ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ
- భవన శిథిలాల కింద  అనేక మంది!?
- వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
- సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు



దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతి చెందినట్లు వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికితీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి. అధికారుల సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40 వేల మంది ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి అక్కడి పరిస్థితి దయనీయంగా మారింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల వివరాల ప్రకారం, లా గువేరాలో 100కు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించడం, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టంగా మారిందని వారు తెలిపారు.

భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా నేలమట్టమైనట్లు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో తమ దేశానికి అండగా నిలిచిన ప్రపంచ దేశాలకు డెల్సీ రోడ్రిగ్స్ కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో సహాయక చర్యల్లో భాగస్వాములవుతున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ దేశాలు చూపుతున్న సంఘీభావం తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందని ఆమె అన్నారు.భూకంపం అనంతరం సమాచార మార్పిడిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. అత్యవసర సమాచారాన్ని ప్రజలకు త్వరగా చేరవేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలాలో 'ఎక్స్' సామాజిక మాధ్యమ వేదికను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024లో అప్పటి ప్రభుత్వం ఈ మైక్రోబ్లాగింగ్ వేదికపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, వెనెజువెలాకు అంతర్జాతీయంగా భారీగా సహాయం అందుతోంది. అమెరికా 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని పంపనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు తెలిపింది. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలు కూడా వైద్య బృందాలు, సహాయక సిబ్బంది, అత్యవసర సామగ్రిని పంపేందుకు ముందుకొచ్చాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని సజీవంగా రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రభుత్వం, బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతోంది.

# పాఠశాలలు, పిల్లలపై దాడులు ఉపేక్షించం

### ఐరాసలో గళమెత్తిన భారత ప్రతినిధులు

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ప్రాంతాల్లో నలిగిపోతున్న పిల్లలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సరిహద్దుల్లో యుద్ధాలు, అంతర్గత ఘర్షణల సమయంలో పాఠశాలలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేవారిని వదిలిపెట్టొద్దని, చట్టం ముందు నిలబెట్టాలని భారత్ పేర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా భారత్ ఈ మేరకు స్పష్టం చేసింది. కేవలం పిల్లలకు రక్షణ కల్పించడం మాత్రమే సరిపోదని, వారిపై అఘాయిత్యాలకు ఒడిగట్టే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించినప్పుడే ఆ రక్షణకు పూర్తి అర్థం చేకూరుతుందని నొక్కి చెప్పింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ భద్రతా మండలిలో జరిగిన "సంఘర్షణల ప్రభావితమైన పిల్లల విద్యా సంరక్షణ - నిబంధనల అమలు" అనే అంశంపై జరిగిన చర్చలో పాల్గొని ఆయన మాట్లాడారు. యుద్ధాలు, అంతర్గత కలహాల వల్ల తీవ్రంగా నష్టపోయేది భవిష్యత్తు తరమైన పిల్లలేనని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. భీకర ఘర్షణల సమయంలో కూడా విద్య అనేది పిల్లల ప్రాథమిక హక్కుగా కొనసాగాలని, దీన్ని ఏ శక్తీ హరించలేదని పర్వతనేని హరీశ్ స్పష్టం చేశారు. సమాజంలో శాశ్వత శాంతిని స్థాపించడంలో విద్య అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని, సాయుధ పోరాటాల్లో పిల్లల ప్రాణాలను కాపాడటానికి, వారి విద్యా హక్కును రక్షించడానికి భారతదేశం ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. పాఠశాలలపై బాంబుల వర్షం కురిపిస్తూ, బాల్యాన్ని చిదిమేస్తున్న శక్తుల పట్ల అంతర్జాతీయ సమాజం కఠినంగా వ్యవహరించకపోతే మానవాళికే ముప్పని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హక్కుల ఉల్లంఘనలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన స్థాయికి చేరుకున్నాయని భారత్ గుర్తుచేసింది. ఈ మేరకు ఇటీవల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సమర్పించిన నివేదికలోని గణాంకాలను ప్రస్తావించింది. ఈ నివేదికలోని గణాంకాలు అంతర్జాతీయ సమాజపు సామూహిక వైఫల్యానికి అద్దం పడుతున్నాయని విచారం వ్యక్తం చేసింది. కేవలం ఒక సంవత్సర కాలంలోనే పిల్లలపై ఏకంగా 38,558 తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయని ఐరాస నివేదిక చెబుతోంది. వీటివల్ల ప్రపంచవ్యాప్తంగా 24,174 మంది పిల్లలు ప్రత్యక్షంగా నష్టపోయారు. ఇందులో 15,493 మంది బాలురు, 7,990 మంది బాలికలు ఉండగా, మిగిలిన వారి వివరాలు లభ్యం కాలేదు.



ఐక్యరాజ్యసమితి ఈ రికార్డులను సేకరించడం ప్రారంభించిన తర్వాత, ఇంత భారీ సంఖ్యలో పిల్లలు హింసకు గురికావడం ఇదే మొదటిసారి. యుద్ధాలు, అంతర్గత కలహాలు జరిగే ప్రాంతాల్లో పిల్లలపై ఒకటి కంటే ఎక్కువసార్లు జరుగుతున్న దాడుల సంఖ్య కూడా ఏటా పెరిగిపోతోందని నివేదిక చెబుతోంది. యుద్ధ నిబంధనలను, అంతర్జాతీయ మానవతా చట్టాలను ఆయా పక్షాలు తుంగలో తొక్కుతున్నాయని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే, కేవలం ఒక్క ఏడాదిలోనే పాఠశాలలు, విద్యాసంస్థలపై జరిగిన దాడుల సంఖ్య 44 శాతం పెరిగాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 47.3 కోట్ల మంది పిల్లలు అంటే ప్రపంచంలోని ప్రతి ఆరుగురిలో ఒకరు యుద్ధ వాతావరణంలో బతుకుతున్నారు లేదా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వలసపోతున్నారని ఐరాస నివేదిక చెప్పింది. వీరిలో 8.5 కోట్ల మందికి పైగా పిల్లలకు అసలు చదువుకునే భాగ్యమే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది పిల్లల భవిష్యత్తును మాత్రమే కాదని, ఆయా దేశాల భవితవ్యాన్ని కూడా నాశనం చేస్తోందని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ బలగాలే బాధ్యతారహితంగా ఆసుపత్రులు, పాఠశాలలపై దాడులకు కారణమవుతున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. ఈ సంక్షోభ పరిస్థితుల్లో పిల్లల రక్షణ కోసం భారత్ కొన్ని పరిష్కార మార్గాలను సూచించింది. ప్రతి దేశంలోనూ పిల్లల విద్యా హక్కును కాపాడటంలో ఆయా ప్రభుత్వాలదే ప్రాథమిక బాధ్యత అని ఐరాస వేదికపై భారత్ స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత్ సాధించిన ప్రగతిని హరీష్ పర్వతనేని వివరించారు. భారతదేశంలో 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించేలా 'విద్యా హక్కు'ను రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కుగా మార్చినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు, పేద పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను చేర్చడానికి భారత్ సాంకేతికతను అందిపుచ్చుకుందని, ఇందులో భాగంగానే దేశంలో 'దీక్ష' అనే జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను విజయవంతంగా నడుపుతోందని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పాఠశాలలు మూతపడినప్పుడు ఈ డిజిటల్ విద్య ఎలాగైతే కోట్ల మంది పిల్లల చదువులను కాపాడిందో, అదే విధంగా యుద్ధాలు, ఘర్షణల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లోని పిల్లలకు విద్యను అందించడానికి డిజిటల్ లెర్నింగ్ ఒక అద్భుతమైన వంతెనలా ఉపయోగపడుతుందని భారత్ ప్రపంచానికి దిశా నిర్దేశం చేసింది. భారతదేశం కేవలం తన దేశ సరిహద్దులకే పరిమితం కాకుండా, పొరుగు దేశాలలోని శరణార్థులు, అంతర్గతంగా నిరాశ్రయులైన కుటుంబాల పిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడుతోందని హరీశ్ స్పష్టం చేశారు. యుద్ధం వల్ల సర్వస్వం కోల్పోయిన పొరుగు దేశాల్లో విద్యా మౌలిక వసతులను నిర్మించడం, పాఠశాలలను పునర్నిర్మించడం, యువతకు ఉపాధి కల్పించే వృత్తి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయడంలో భారత్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటూ తన బాధ్యతను చాటుకుంటోందని భద్రతా మండలి వేదికగా భారత్ ప్రకటించింది.

## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

మొదటిపేజీ తరువాయి..

రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు. విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. నిందితులు ఎనిమిది మంది మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత కోర్టులో హాజరుపరుస్తారు. మొహర్రం కారణంగా ఈరోజు కోర్టులకు సెలవు. అందువల్ల, నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారు. డ్యూటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనగా, సాధారణ కోర్టు పనివేళల వెలుపల, సెలవు దినాల్లో లేదా వారాంతాల్లో, అరెస్టు, రిమాండ్ లేదా బెయిల్‌కు సంబంధించిన అత్యవసర న్యాయపరమైన విషయాలను విచారించడానికి నియమించిన న్యాయమూర్తి.రామ మందిర కానుకల దొంగతనం కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయిన అనంతరం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిందని ఆయన తెలిపారు. సిట్ వేగంగా దర్యాప్తు జరిపి తన నివేదికను సమర్పించగా, వెంటనే కేసులు నమోదు చేశారు. ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. అయోధ్య హిందూ విశ్వాసానికి ప్రతీక. విశ్వాసాన్ని దెబ్బతీయడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో కానుకల దొంగతనం జరిగింది. ఇది బహిర్గతమైన వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఆ సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందులో పలువురు గుర్తుతెలియని వ్యక్తులతోపాటు, ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా, శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, శ్రీరామ్ శంకర్ యాదవ్ అలియాస్ తిను పేర్లు చేర్చారు. గుర్తించని ఇతర వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్లు, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద అభియోగాలు మోపారు.ఎఫ్ఐఆర్ నమోదైన వారందరూ ఆలయంలోని విరాళాలు, నగదు నిర్వహణతో ఏదో ఒక విధంగా ఆలయం ట్రస్ట్‌తో సంబంధం కలిగి ఉన్నారని చెబుతున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి అయిన చంపత్ రాయ్‌కు తిన్ను యాదవ్ సహచరుడని చెబుతున్నారు. విరాళాల పెట్టె తాళాలు అతని వద్దే ఉన్నాయని విచారణలో వెల్లడైంది. అనుకల్ప్ మిశ్రా విరాళాలను లెక్కించేవాడు . లవ్‌కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రాకు బంధువని చెబుతున్నారు. మనీష్ యాదవ్, తిన్ను యాదవ్ మేనల్లుడు. సుభాష్ శ్రీవాస్తవ నగదు లెక్కించేవాడు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అవినాష్ శుక్లా కూడా పాలుపంచుకున్నాడు. కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా కూడా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు చాలావరకు కానుకల లెక్కింపు, నగదు నిర్వహణ ప్రక్రియలో పాలుపంచుకున్న ఉద్యోగులేనని అర్థమవుతోంది. ఇది, వీరు వ్యవస్థలోని కింది స్థాయి వ్యక్తులు మాత్రమేనా, లేక ఈ వ్యవస్థ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశాలు, రక్షణలో పనిచేస్తోందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.

## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

మొదటిపేజీ తరువాయి..

ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది.  ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటి నుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. " పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో ఎలాంటి మార్పు లేదు" అని ఒక ఉన్నతాధికారి స్పష్టం చేశారు. గతంలో  బిహార్‌లో జరిగిన ూ×=, అసోంలో జరిగిన ప్రత్యేక సవరణలు, ఆ తర్వాత జరిగిన వివిధ దశల ఓటర్ల జాబితా సవరణలలో కూడా పాస్‌పోర్ట్‌ను ఒక ప్రామాణిక పత్రంగానే పరిగణించారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి కొత్త విధానాన్ని తీసుకురాలేదని, పాత పద్ధతులే అమల్లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంటే దశాబ్ద కాలంగా పాస్‌పోర్ట్ అనేది ఓటరుగా నమోదు కావడానికి ఒక నమ్మదగిన ఆధారంగా ఉంటూ వస్తోంది. చట్టపరంగా చూస్తే పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి భారత వెలుపలికి వెళ్లడానికి లేదా తిరిగి రావడానికి ఇచ్చే ప్రయాణ పత్రం. అయితే ఓటర్ల జాబితా తయారీ సమయంలో , సదరు వ్యక్తి వివరాలను సరిచూడటానికి అధికారులు కోరే 12 పత్రాలలో  ఇది ఒకటి. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దరఖాస్తుదారు సమర్పించిన ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఓటు హక్కుపై నిర్ణయం తీసుకుంటారు.  ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసేటప్పుడు పాస్‌పోర్ట్ మాత్రమే కాకుండా, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి మరో 11 పత్రాలను కూడా ప్రభుత్వం అనుమతిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కానీ, ఎన్నికల సంఘం కానీ పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి,



**జూన్ 26 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల్ వడియారం గ్రామ పంచాయతీ పరిధిలో కరెంట్ షాక్ తగిలి ఒక పాడి గేదె అక్కడి కక్కడే మృతి చెందింది. వడియారం గ్రామానికి చెందిన పేద రైతు, వెల్దుర్తి ఎల్లం పాడి గేదె పొలం వద్దకు మేతకు వెళ్లగ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురైంది. పేద రైతు
కుటుంబానికి జీవనాధారమైన పాడి గేదె తన కళ్లముందే షాక్ కు గురై మరణించడంతో, యజమాని ఎల్లం కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదం వల్ల ఆ పేద రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు,

# భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తెలంగాణ రక్షణ సేన



**సంగారెడ్డి జిల్లా, జూన్ (26) సి కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** నారాయణఖేడ్ పట్టణంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జూలై 2న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ భూ పోరాట కార్యక్రమం పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఇంచార్జ్ బాపు మాల్ శెట్టి నాయకత్వం వహించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ ఆశయాల సాధన, భూ సమస్యల పరిష్కారం, పేదలకు భూముల పంపిణీ, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటి కీలక అంశాల సాధన కోసం ఈ భూ పోరాటాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యమకారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జూలై 2న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నారాయణఖేడ్ ఇంచార్జ్ బాపు మాల్ శెట్టి, సీనియర్ నాయకులు కృష్ణ మాస్టర్, రాష్ట్ర జేఏసీ నాయకులు భవాని, కవిత, శివశంకర్, నియోజకవర్గ నాయకులు మాణిక్యం ముదిరాజ్, ఎండి అరిఫ్, నాగిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు దిలీప్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటమే బీఆర్ఎస్ లక్ష్యం: రావులపల్లి రాంప్రసాద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 26,** భద్రాచలం పట్టణంలోని తెలంగాణ హరిత హోటల్ లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పార్టీ నాయకుడు మానే రామకృష్ణ పాల్గొని పలు రాజకీయ, ప్రజా సమస్యలపై మాట్లాడారు.
ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్‌కు ఒక్కో పార్టీ కార్యకర్తను నియమించామని తెలిపారు. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా పరిశీలనతో పాటు స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.
పంచాయతీ ఎన్నికల అనంతరం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీలకు కార్మికుల వేతనాలు, వాహనాల ఇంధన ఖర్చులకు అవసరమైన నిధులు విడుదల కాలేదని ఆరోపించారు.
భద్రాచలం ప్రాంతంలో ఇసుక ర్యాంపుల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని, రైజింగ్ కాంట్రాక్టర్ల దోపిడీని ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు.
భద్రాద్రి జిల్లాకు చెందిన మంత్రులు స్థానిక సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు.
మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు హయాంలో ప్రకటించిన సంక్షేమ పథకాలను మళ్లీ అమలు చేయడానికి పార్టీ కృషి చేస్తుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో రావులపల్లి పృథ్వి, ప్రభోద్ కుమార్, ఆకోజు సునీల్ కుమార్,పూర్ణచంద్ర రావు, ప్రదీప్,శివ,బాబీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు రంగం సిద్ధం.

**రూ.200 కోట్ల ప్రాజెక్టుకు సాంకేతిక పరిశీలన పూర్తి**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 26,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనులకు సంబంధించి కీలక ముందడుగు పడింది. రూ.200 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థకు చెందిన సాంకేతిక అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు, చేపట్టాల్సిన నిర్మాణ పనులు, సాంకేతిక అవసరాలు, అమలు విధానంపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టు అమలుకు అవసరమైన సాంకేతిక అంశాలను పరిశీలించి పనుల కార్యాచరణపై ప్రణాళిక రూపొందించారు.
అభివృద్ధి పనులను శనివారం నుంచి అధికారికంగా ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భద్రాచలం క్షేత్ర అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ నాయకుడికిపరామర్శ

**నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు**



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన ఇటీవలె రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన పిల్లుట్ల రఘు
ఇటీవల హుజూర్నగర్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి హాజరై ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో రాయినిగూడెం సమీపంలోని భానుచందర్ రైస్ మిల్లుకు చెందిన రేకులు కాళ్లపై పడటంతో నట్టే సైదయ్య తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరగడంతో సూర్యాపేట లోని అమ్మ ఆస్పత్రిలో శస్త్రచికిత్స నిర్వహించారు.
చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న సైదయ్యను పిల్లుట్ల రఘు, బీఆర్ఎస్ నాయకులు కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ, నట్టే సైదయ్యకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులుగుగులోతు కృష్ణానాయక్ , మాజీ జెడ్పిటిసిబానోతు జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల రమణారెడ్డి , రాపోల్ నవీన్ కుమార్ , వీరంరెడ్డి శంబి రెడ్డి , సర్పంచులుబొల్లెపల్లి రామనాథం , బొలిశెట్టి సుధీర్ , బచ్చలకూరి శ్రీనివాస్, నకరికంటి సుధా నాగరాజు , మాజీ సర్పంచి కర్నాటి నాగిరెడ్డి, కుక్కునూరి అంజయ్య, బెక్కం విజయ్ కుమార్, మండవ నాగేశ్వరరావు, ఫంగ వీరస్వామి గుగులోతు నీలా హేమ్లు నాయక్ నరేందర్ నాయక్ మాజీ ఎంపీటీసీ కడప విశాఖ, దొంతగాని రాంబాబు, మద్ది భాస్కర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సి కే న్యూస్ :**ఈరోజు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారి ఆదేశానుసారంగా ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో రోమా డాగ్ తో ఇచ్చోడలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ కేజీబీవీ స్కూల్ నందు పిల్లలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ మరియు అనుమానిత ప్రాంతాలైన పల్లె ప్రకృతి వనం విద్యానగర్ లో గల కళ్ళు కాంపౌండ్ నందు తనిఖీలు నిర్వహించినారు ఇట్టి టీంలో డాగ్స్ స్కడ్ ఇంచార్జ్ విత్ రోమా డాగ్ మరియు ఈగల్ టీం సభ్యులు వా. ప్రభాకర్ గౌడ్ రుక్మారెడ్డి ఈశ్వర్ సింగ్ మరియు సందీప్ పాల్గొన్నారు





**సి కే న్యూస్ :**ఈరోజు మొహరం పండుగ సందర్భంగా రుయ్యాడి గ్రామములో సవారి బంగ్లా లో పిరిలాని దర్శించుకొని పూజలు చేసిన డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్.మాజీ ఎంపీ సోయం బాపురావ్. మున్సిపల్ చేర్మెన్ బండారి అనూష సతీష్ . లైబ్రరి చైర్మన్ మల్లెపూల నరసయ్య. మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి. మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి. మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి. దీ బాపన్న.మాజీ ఎంపీపీ ఖ లక్ష్మి రాజేశ్వర్. మండల పార్టీ అధ్యక్షులు కే ప్రతాప్. దౌలత్. ఎ విట్టల్.రుయ్యాడి సర్పంచ్ ఉడుగు రాకేష్. వార్డు సభ్యులు. మార్కెట్ డైరెక్టర్లు.కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమన్న.అనిల్. సంజయ్. వెంకన్న యాదవ్.రమేష్ రెడ్డి. పాండురంగ్. శివుడు.రుయ్యాడి గ్రామ నాయకులు పాల్గొన్నారు

# చదువు విలువ తెలుసుకో....భవిష్యత్తును తీర్చిదిద్దుకో

- గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక కసరత్తు
- పాఠశాల చేరికలపై డిప్యూటీ వార్డెన్ దృష్టి

**(సీ కే న్యూస్) ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూన్ 26 2026:** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడిచినా పలువురు విద్యార్థులు ఇంకా పాఠశాల, వసతి గృహాలకు హాజరు కాకపోవడంతో మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ డి.ఎస్. నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఆయన బడికి దూరంగా ఉన్న విద్యార్థులను తిరిగి విద్యాభ్యాసంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో గ్రామాల వారీగా పర్యటిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా కొత్త మేడేపల్లి గ్రామంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పిల్లలు పాఠశాలకు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని సూచించారు. ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, వైద్య సదుపాయాలు, ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు.
అనంతరం ఏన్కూరు మండలంలోని సుదూర గ్రామాలైన జంపాలనగర్, కొత్త మేడేపల్లి, ఊటవాగు, తుంగారం తదితర గ్రామాలను సందర్శించి విద్యార్థుల కుటుంబ సభ్యులను నేరుగా కలిశారు. గ్రామ పెద్దల సహకారంతో విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పాఠశాలలో చదివిన సాయి చరణ్, మోహన్, నీల రామ్ నాయక్, సాయి వర్షిత్, భరత్, రవీందర్, మల్ల, గంగరాజు, దేవా, సునీల్, విజయ్, మురళి, గోపి తదితర విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేరేలా ప్రోత్సహించారు.
డిప్యూటీ వార్డెన్ సూచనలకు సానుకూలంగా స్పందించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వెంటనే పాఠశాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అధికారులు స్వయంగా గ్రామాలకు వచ్చి అవగాహన కల్పించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.
విద్యార్థుల చదువుకు అంతరాయం కలగకుండా, ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా చూడాలనే లక్ష్యంతో డిప్యూటీ వార్డెన్ డి.ఎస్. నాగేశ్వరరావు చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.





# విద్యుత్ షాక్ తో మూడు ఎద్దులు ఒక మేక మృతి



**సీ కే న్యూస్ గంగారం మండల (పతినిధి దుర్గం మురళి నేత** గంగారం మండల్ పూనుగోండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో కరెంట్ షాక్ తగిలి మూడు ఎద్దులు ఒక మేక అక్కడి కక్కడే మృతి చెందింది. పూనుగోండ్ల గ్రామానికి చెందిన పేద రైతులు పెనక వెంకటయ్య తండ్రి పెద్ద పాపయ్య ఒక ఎద్దు పెనక పాపరావు తండ్రి చిన్న లక్ష్మయ్య ఎద్దు మొత్తం 3 పెనక చిన్న నర్సయ్య తండ్రి పాపయ్య ఒక్క మేక పొలం వద్దకు మేతకు వెళ్లగ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురైంది. పేద రైతు
?కుటుంబానికి జీవనాధారమైన ఎద్దు లు మేక తన కళ్లముందే షాక్ కు గురై మరణించడంతో, యజమాని పెనక కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదం వల్ల ఆ పేద రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, బాధిత రైతు కుటుంబాలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు,

# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం,

- యువత జీవితానికి బంగారు బాటలు వేద్దాం
- సమాజం కోసం ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి:
- ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి,




**జూన్ 26 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణ కేంద్రంలో శుక్రవారం, అంతర్జాతీయ మాదకద్రవ్యాలకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట మండల కేంద్రంలో ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, పి విష్ణు ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద నుండి మక్కరాజుపేట రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థిని విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఈ ర్యాలీ నిర్వహించారు, ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి సమక్షంలో విద్యార్థులు, యువత, గ్రామ ప్రజలు కలిసి "డ్రగ్స్‌కు నో చెబుతూ జీవితాలను కాపాడుకుందాం" అంటూ మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపన కోసం చేతులు చాచి ఉమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల వంటి మహమ్మారి బారినపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు తెలుపుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర డ్రగ్స్ రవాణా, విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు, ఎర్ర యాదగిరి, స్థానిక యువకులు బాలేష్, అక్బర్, నరేష్, ఎల్లేష్, జీవన్, చేగుంట పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం.. గంగమ్మ అమ్మ వారి పునఃప్రతిష్టాపన. వేద మంత్రోచ్ఛారణలతో మారుమ్రోగుతున్న బొప్పారం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం బొప్పారం గ్రామంలో శ్రీ కోదండరామ స్వామిదేవాలయం లో నూతన జీవద్వజ(ధ్వజస్తంభ), గంగమ్మ అమ్మ వారి పునఃప్రతిష్టాపన మహోత్సవములు త్రయాహ్నిక దీక్షగా 25,26,27, తేదీలలో శ్రీ మాన్ బొర్రా వాసుదేవాచార్యులు (ముత్తారం) వారియాజ్ఞీకఆధ్వర్యంలోనిర్వహించబడుచున్న యాగశాల లో పలు కుటుంబాలవారు యాగం పూర్తయ్యాక పూర్ణకుంభంతో మేళతాళాలతో వేదపండితులుశ్రీ కోదండరామ స్వామి దేవాలయం వరకు మంత్రోచ్ఛారణల తో గ్రామంనలుదిక్కులమారుమ్రోగేలా దేవాలయం కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ రహమతుల్లా
,ఉపసర్పంచ్ సుదా,ఆత్మకమిటి డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ సభ్యులు రేకం వెంకటేశ్వర్లు,చిలికేసి పెద్ద లింగయ్య,చిలికే సి వెంకటేశ్వర్లు, షేక్ షిలార్ సాహెబ్,జోనబోయిన వీరబాబు,మెండె చినవీరయ్య, చిలికేసి కృష్ణంరాజు,గురిజాల సంజీవరావు. గ్రామ పెద్దలు, ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## SIR ఎన్యూమరేషన్ ఫామ్ ను అందజేసిన BLO, BLA గారు



**సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట ఎమ్మెల్యే స్వగృహమునందు గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని బూత్ నంబర్ 233 లో ూ×= ప్రక్రియ భాగంలో ఎన్యూమరేషన్ ఫామ్ ను ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి గారికి తనయుడు శ్రీ బండ్ల సాయి సాకేత్ రెడ్డి గారికి దీూూ, దీూూ గారు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, దీూూ రామాంజనేయులు, దీూూ మహేష్, నాయకులు దౌలన్న, ఇమ్రాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పద్ధతి మార్చుకోండి లేదంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు.

**రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 26,** భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల ప్రవర్తన, ప్రస్తుతం వారు అనుసరిస్తున్న జీవన విధానంపై డీఎస్పీ ఆరా తీశారు. అలాగే, వారు ఏయే కేసుల్లో నిందితులుగా ఉన్నారో వివరాలు తెలుసుకుని, భవిష్యత్‌లో వారి ప్రవర్తన ఎలా ఉండాలనే అంశంపై సూచనలు చేశారు.
ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
గత నేరాలను పూర్తిగా విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని రౌడీషీటర్లకు సూచించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు.
పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్ధతి మార్చుకోండి లేదంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు.

**రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 26,** భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల ప్రవర్తన, ప్రస్తుతం వారు అనుసరిస్తున్న జీవన విధానంపై డీఎస్పీ ఆరా తీశారు. అలాగే, వారు ఏయే కేసుల్లో నిందితులుగా ఉన్నారో వివరాలు తెలుసుకుని, భవిష్యత్‌లో వారి ప్రవర్తన ఎలా ఉండాలనే అంశంపై సూచనలు చేశారు.




ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
గత నేరాలను పూర్తిగా విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని రౌడీషీటర్లకు సూచించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు.
పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సభ పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ గుర్రాల వెంకటర్‌రెడ్డి .

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మత్కేపల్లి ఎక్స్ రోడ్ -- జగన్నాథపురం సమీపంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు సంబంధించిన పార్కింగ్ ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ వెంకట్‌రెడ్డి పరిశీలించారు.
సీఎం సభకు భారీ సంఖ్యలో ప్రజలు, వాహనాలు తరలివచ్చే నేపథ్యంలో సుమారు 125 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేసే బాధ్యతను ఖమ్మం జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖకు అప్పగించారు. ఈ మేరకు ఎస్ఈ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన భూమి చదును చేసే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అధికారుల సమన్వయంతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి కావస్తుండగా, 125 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ స్థలం పూర్తిస్థాయిలో శనివారం అందుబాటులోకి రానుంది. సీఎం సభకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా అధికారులు కృషి చేస్తున్నారని ఎస్ఈ వెంకట్‌రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో డిఈలు కెవికె శ్రీనివాస్, వెంకటేశ్వరరావు , ఏఈ రఘు ప్రదీప్ పాల్గొన్నారు.





## దక్షత డీ-అడిక్షన్ సెంటర్‌ను స్థానిక అధికారులతో కలిసి సందర్శించిన డీఎస్పీ అరుణ్ కుమార్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 26,** భద్రాచలం డివిజన్ డిఎస్పి, తన సిబ్బందితో కలిసి ఈ రోజు భద్రాచలంలోని స్థానిక దక్షత డీ–అడిక్షన్ సెంటర్‌ను సందర్శించి, తెలంగాణా ప్రభుత్వం ద్వారా ఈగల్ టీం, హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఆట వస్తువులైన కారమ్ బోర్డ్స్, చెస్ బోర్డ్స్ లను డీ–అడిక్షన్ సెంటర్ నిర్వాహకులకు అందజేసి, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి, వారికి కాలక్షేపానికి, ఆట విడుపులకు ఆట వస్తువులను పంపిణి చేసినట్లుగా వివరించినారు.
మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరిస్తూ మరియు మాదక ద్రవ్యాలు, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబ జీవితం ముక్కలవుతుందని మరియు సమాజంలో గౌరవం పోతుందని హెచ్చరించారు. చికిత్స పూర్తి చేసుకున్న తర్వాత బాధితులు పాత అలవాట్లను పూర్తిగా విస్మరించాలని, ఆత్మవిశ్వాసం తో సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి మరియు కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు , ఎస్ ఐలు, స్వప్న, సతీష్ లు మరియు పోలీస్ సిబ్బంది, దక్షత డీ–అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో గణన (ఎన్యూమరేషన్) ఫారాల ఇంటింటి పంపిణీ ప్రారంభం.

### గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు చేతుల మీదుగా ప్రారంభం.


**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ (గణన) ఫారాల ఇంటింటి పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలను జతచేసి సంబంధిత బీఎల్ఓకు నిర్ణీత గడువులోపు అందజేయాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.



ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి పూర్తి సహకారం అందించాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ బీఎల్ఓలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో చేగుంటలో మొహరం ఉత్సవాలు





- మండల ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు, తెలిపిన
- సర్పంచ్ స్రవంతి సతీష్

**జూన్ 26 (సి కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ కేంద్రం లో శుక్రవారం మొహరం ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాలకు చేగుంట సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ, పాలకవర్గం సభ్యులతొ కలిసి మొహరం ఉత్సవాలలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మొహరం ఇస్లామీయ క్యాలెండర్‌లో తొలి నెలగా ముస్లింలు భావిస్తారని. ఈ నెలలో కర్బలా యుద్ధంలో వీరమరణం పొందిన ఇమామ్ హసేన్, ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు మొహరం ఆచరిస్తారని . సత్యం, ధర్మం, న్యాయం కోసం చేసిన త్యాగానికి ప్రతీకగా మొహరం నిలిచింది కాబ్బటి . తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఈ వేడుకలు "పీర్ల పండుగ"గా ప్రసిద్ధి చెందాయని . మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. గ్రామ ప్రజలు, భక్తిశ్రద్ధలతో మొహరం ఉత్సవాలను నిర్వహిస్తూ గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. పూర్వీకులు ప్రారంభించిన ఈ ఆచారాన్ని నేటి యువత కూడా అదే ఉత్సాహంతో కొనసాగించడం విశేషం.
గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు కలిసి మొహరం పీర్లను సంప్రదాయబద్ధంగా ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమాల మధ్య గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగుంట పంచాయతీ పాలకవర్గం, మసీద్ అధ్యక్షులు, ముస్లిం సోదరులు ప్రజలు పాల్గొన్నారు,

## బాస్ హనుమంతు నాయుడు ఢ శ్యామల గారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** కష్టకాలంలో బిఆర్ఎస్ పార్టీని ముందుండి నడిపిస్తున్న పుణ్య దంపతులు గద్వాల నియోజకవర్గ దీ=ూ ఇన్చార్జి
బాస్ హనుమంతు నాయుడు ఢ శ్యామల గారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందువాసి గ్రామ దీ=ూ పార్టీ నాయకులు సిరికి ఇంజన్న, 5వ వార్డ్ మెంబర్ నెక్కి చిన్న తిమ్మప్ప, మలబద్ధి ఆంజనేయులు, తిమ్మప్ప



తదితరులు పాల్గొన్నారు

## దక్షత డీ-అడిక్షన్ సెంటర్‌ను స్థానిక అధికారులతో కలిసి సందర్శించిన డీఎస్పీ అరుణ్ కుమార్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 26,** భద్రాచలం డివిజన్ డిఎస్పి, తన సిబ్బందితో కలిసి ఈ రోజు భద్రాచలంలోని స్థానిక దక్షత డీ–అడిక్షన్ సెంటర్‌ను సందర్శించి, తెలంగాణా ప్రభుత్వం ద్వారా ఈగల్ టీం, హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఆట వస్తువులైన కారమ్ బోర్డ్స్, చెస్ బోర్డ్స్ లను డీ–అడిక్షన్ సెంటర్ నిర్వాహకులకు అందజేసి, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి, వారికి కాలక్షేపానికి, ఆట విడుపులకు ఆట వస్తువులను పంపిణి చేసినట్లుగా వివరించినారు.
మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరిస్తూ మరియు మాదక ద్రవ్యాలు, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబ జీవితం ముక్కలవుతుందని మరియు సమాజంలో గౌరవం పోతుందని హెచ్చరించారు. చికిత్స పూర్తి చేసుకున్న తర్వాత బాధితులు పాత అలవాట్లను పూర్తిగా విస్మరించాలని, ఆత్మవిశ్వాసం తో సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి మరియు కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు , ఎస్ ఐలు, స్వప్న, సతీష్ లు మరియు పోలీస్ సిబ్బంది, దక్షత డీ–అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో చేగుంటలో మొహరం ఉత్సవాలు

- మండల ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు, తెలిపిన
- సర్పంచ్ స్రవంతి సతీష్





**జూన్ 26 (సి కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ కేంద్రం లో శుక్రవారం మొహరం ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాలకు చేగుంట సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ, పాలకవర్గం సభ్యులతొ కలిసి మొహరం ఉత్సవాలలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మొహరం ఇస్లామీయ క్యాలెండర్‌లో తొలి నెలగా ముస్లింలు భావిస్తారని. ఈ నెలలో కర్బలా యుద్ధంలో వీరమరణం పొందిన ఇమామ్ హసేన్, ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు మొహరం ఆచరిస్తారని . సత్యం, ధర్మం, న్యాయం కోసం చేసిన త్యాగానికి ప్రతీకగా మొహరం నిలిచింది కాబ్బటి . తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఈ వేడుకలు "పీర్ల పండుగ"గా ప్రసిద్ధి చెందాయని . మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. గ్రామ ప్రజలు, భక్తిశ్రద్ధలతో మొహరం ఉత్సవాలను నిర్వహిస్తూ గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. పూర్వీకులు ప్రారంభించిన ఈ ఆచారాన్ని నేటి యువత కూడా అదే ఉత్సాహంతో కొనసాగించడం విశేషం.
గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు కలిసి మొహరం పీర్లను సంప్రదాయబద్ధంగా ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమాల మధ్య గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగుంట పంచాయతీ పాలకవర్గం, మసీద్ అధ్యక్షులు, ముస్లిం సోదరులు ప్రజలు పాల్గొన్నారు,

## రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి

# సన్నాహక సమావేశం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ నెల 30వ తేదీన చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్‌లో జరగనున్న సీఎం రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణాపురం గ్రామంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చేలా కార్యాచరణ రూపొందించారు. గ్రామాల వారీగా విస్తృత ప్రచారం చేపట్టి సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉప సర్పంచ్ గాదె రామారావు, గ్రామ అధ్యక్షులు తూము అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, జోనల్ ఇంచార్జ్ ఆలస్యం భశ్వయ్య, ంఎ ఖాసీం మరియు, సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు ,గ్రామ కాంగ్రెస్ నాయకులు చింతకాని మండల సోషల్ మీడియా కోర్డినేటర్ కొర్లపాటి అంజయ్య సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రం నందు

- **గద్వాల్ పట్టణంలో 24 వార్డు నందు దీ=ూ పార్టీ**
- **గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమంతు నాయుడు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ బి. ఎస్ కేశవ్ గారి ఆదేశానుసారం వార్డు నెంబర్ 24**
- **ఎన్నుమరేషన్ ఫామ్స్ ను డిస్ట్రిబ్యూషన్ లో పాల్గొన్న 24 వార్డ్ కౌన్సిలర్ గువ్వల గోపాల్**



**సి.కె న్యూస్ ప్రతినిధి గద్వాల్ :** ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొని ఎన్నో మరేషన్ ఫారాలు అందజేయడం జరిగింది. ా×= కార్యక్రమంలో అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదు కావాలని.. ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండాలని తప్పులు లేకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమంలో విజయవంతం చేయాలని దీూా కు సహకరించాలని కోరడం జరిగింది.

కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అన్వర్ వెల్డింగ్ మక్బుల్ వార్డు ప్రజలు పాల్గొన్నారు

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- **రైతులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సంఘీభావంగా ప్రతి రైతు సభకు తరలిరావాలి**
- **సర్పంచులు తాళ్లూరి స్వప్న, కంచం ద్రౌపతి**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈనెల 30వ తేదీన చింతకాని మండలంలోని మత్కేపల్లి క్రాస్ రోడ్, లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఒ స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారి సారథ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జగన్నాధపురం, మత్కేపల్లి గ్రామ సర్పంచులు తాళ్లూరి స్వప్న, కంచం ద్రౌపతి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ మాట్లాడుతూ, రైతే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

రైతుల కష్టానికి తగిన గుర్తింపుగా ఎకరానికి రూ.6,000 చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు విడుదల చేయడం రైతాంగానికి గొప్ప ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, రైతుపై ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు రైతులు అండగా నిలవాలని, ఈ రైతు ఆశీర్వాద సభకు ప్రతి గ్రామం నుంచి రైతులు, మహిళలు, యువత, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, రైతు చిరునవ్వే ప్రభుత్వ విజయానికి నిజమైన కొలమానమని పేర్కొంటూ, మత్కేపల్లి క్రాస్ రోడ్డు లో జరిగే రైతు ఆశీర్వాద సభ చారిత్రాత్మక విజయాన్ని సాధించేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచులు తాళ్లూరి స్వప్న, కంచం ద్రౌపతి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో.... చింతకాని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# థ్రిఫ్ట్ ఫండ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**రాష్ట్ర ముఖ్యమంత్రి, చేనేత మంత్రి, చేనేత కమిషనర్‌కు చేనేత కార్మికుల విజ్ఞప్తి:**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం, పొదుపు అలవాటు పెంపొందించడం, భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అమలు చేస్తున్న థ్రిఫ్ట్ ఫండ్ (చేనేత పొదుపు నిధి) పథకం ప్రస్తుతం నిధుల కొరతతో నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పథకం ప్రకారం చేనేత కార్మికులు తమ నెలవారీ ఆదాయంలో 8 శాతం మొత్తాన్ని =ఐ–1 ఖాతాలో జమ చేస్తే, ప్రభుత్వం అదనంగా 16 శాతం మొత్తాన్ని =ఐ–2 ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. చేనేత కార్మికుల పొదుపు, భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఫిబ్రవరి–2025 నుంచి రెండేళ్ల కాలపరిమితితో పునఃప్రారంభించింది.

అయితే పథకం ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం కేవలం రెండు నెలల వరకు మాత్రమే తన వాటాను =ఐ–2 ఖాతాల్లో జమ చేయగా, అనంతరం చెల్లించాల్సిన సుమారు 13 నెలల ప్రభుత్వ వాటా ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కార్మికులు పేర్కొంటున్నారు. మరోవైపు చేనేత కార్మికులు మాత్రం క్రమం తప్పకుండా తమ వాటాను =ఐ–1 ఖాతాల్లో జమ చేస్తూనే ఉన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో మగ్గం నేసే చేనేత కార్మికులు, అలాగే వారికి సహాయపడే అంచుపట్టే, (కుట్టుతిప్పే) కార్మికులు కలిపి దాదాపు 6,566 మంది థ్రిఫ్ట్ ఫండ్ చేనేత పొదుపు నిధి సభ్యులుగా ఉన్నారు. గద్వాల పట్టణంలోనే సుమారు 320 మంది చేనేత కార్మికులు ఈ పథకంలో సభ్యులుగా చేరి ప్రతినెల తమ వాటాను జమ చేస్తున్నారు.

అయినప్పటికీ ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా =ఐ–2 ఖాతాల్లో జమ కాకపోవడంతో కార్మికులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

ఇప్పటికే ముడి సరుకుల ధరల పెరుగుదల, మార్కెటింగ్ సమస్యలు, ఉపాధి అవకాశాల తగ్గుదల వంటి అనేక ఇబ్బందులతో సతమతమవుతున్న నేతన్నలు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న చేనేత కార్మికులు తమ భవిష్యత్తు భద్రత కోసం కష్టపడి పొదుపు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తన వాటాను సకాలంలో జమ చేయకపోవడం వల్ల చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు థ్రిఫ్ట్ ఫండ్ నిధులు సకాలంలో అందకపోవడం మరింత భారంగా మారిందని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. కార్మికులు కష్టపడి పొదుపు చేసిన సొమ్ముకు ప్రభుత్వం తన వాటాను జతచేస్తేనే ఈ పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని వారు అంటున్నారు.

అందువల్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, చేనేత శాఖ మంత్రి, చేనేత శాఖ కమిషనర్ మరియు సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి థ్రిఫ్ట్ ఫండ్ పథకానికి సంబంధించిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ఇప్పటి వరకు జమ కాలేని ప్రభుత్వ వాటాను తక్షణమే =ఐ–2 ఖాతాల్లో జమ చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా చేనేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చేనేత రంగం రాష్ట్ర సాంప్రదాయ వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్న నేపథ్యంలో, వేలాది మంది చేనేత కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, చేనేత మంత్రి, చేనేత కమిషనర్ వెంటనే స్పందించి థ్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేస్తే వేలాది మంది చేనేత కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గాంధీనగర్ గ్రామంలో రూ.10 లక్షల రుపాయలతో మంజూరయిన జజ రోడ్డు పనులకు శంకుస్థాపన





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం గాంధీనగర్ గ్రామంలో వీ+చీ=జు+ూ నిధులు రూ.10 లక్షల రుపాయల వ్యయంతో చేపట్టనున్న జజ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ వంగూరి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం ,మర్కెట్ కమిటి డైరెక్టర్లు బందెల నాగర్జున ,షేక్ కాసిం మర్కెట్ కమిటి వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ ,గ్రామ జోనల్ ఇన్‌చార్జి ఆలస్యం బసవయ్య , మండల కాంగ్రెస్ నాయకులు , కన్నెబోయిన సీతారామయ్య , నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం , జోనల్ ఇన్‌చార్జి ఇనుకుల్ల నాగ సురరెడ్డి , గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెనుగొండ వెంకన్న , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శ్రీమతి జక్కుల అంజమ్మ గారు, తాళ్లూరి బిందు , కనపర్తి వెంకటరావు ,సీనియర్ నాయకులు ఆకార వెంకటేశ్వరరావు కూరపాటి రాము , గోగుల శ్రీను , సోమా రామ్మూర్తి సయ్యద్ ఉమర్ అలీ బాబా నకులూరి సొందు , టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బత్తుల కొండలరావు , సలువాది లక్ష్మణరావు , మారాభత్తుల జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు.

## గాంధీనగర్ గ్రామ సర్పంచ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం కాలుకు ఆపరేషన్ జరిగిన నేపథ్యంలో ఈరోజు వారిని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున , షేక్ కాసిం గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ వంగూరి రమేష్ గ్రామ జోనల్ ఇన్‌చార్జి ఆలస్యం బసవయ్య , జోనల్ ఇన్‌చార్జి ఇనుకుల్ల నాగ సురారెడ్డి గారు,మండల కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం , , గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెనుగొండ వెంకన్న , నాయకులు గోగుల శ్రీను , ఆకార వెంకటేశ్వరరావు , కనపర్తి వెంకటరావు , కూరపాటి రాము గారు, సోమా రామ్మూర్తి , సయ్యద్ ఉమర్ అలీ బాబా నకులూరి సొందు , సలువాది లక్ష్మణరావు మారాభత్తుల జనార్దన్ రావు తదితరులు పాల్గున్నారు

## గ్రామ అభివృద్ధికి సహకరించండి- గ్రామ సర్పంచ్ భూక్య రవి నాయక్

**చింతలపాలెం సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న ఎర్రకుంట తండా గ్రామంలోసీసీ రోడ్డుపైన రైతులు గ్రామస్తులు తమ ఇంటి ముందు సీసీ రోడ్డుపైన ఇనుప సువ్వలను ఏర్పాటు చేసుకొని పశువులు కట్టడం వల్ల రోడ్డుపై వెళ్లడానికి ఇబ్బంది కలగడంతో ఆ సమస్యను గ్రామ సర్పంచ్ భూక్యా రవి నాయక్ దృష్టిలో ఉంచుకొని ఇంటి ముందు ఉన్న ఆ సువ్వలను తొలగించడం జరిగింది అలాగే ఇకపై రోడ్డుపైన ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉంచుకోవాలని గ్రామపంచాయతీ రోడ్లపై పశువులను కట్టి వేయడం గానీ ట్రాక్టర్ సామాన్లు విడిచిపెట్టడం గాని ఇతరత ఇసుక కంకర ఇతర వస్తువులు విడిచిపెట్టడం గాని చేస్తే వారిని ప్రత్యేకంగా గుర్తించి గ్రామపంచాయతీ పన్ను ఫైన్ 5000 రూపాయలు వేస్తామని గ్రామస్తులను హెచ్చరించి విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు భుక్య హరిచంద్ నాయక్ మరియు బంజారా జేఏసీ నాయకుడు గ్రామ సామాజిక సేవాకర్త ధరావత్ నరసింహ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం--రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్థానిక శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చింతకాని మండల పరిధిలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ -- సమీపంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

సభా ప్రాంగణం, స్టాల్స్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సభలో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.

రైతుల అభ్యున్నతి, వ్యవసాయాభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ రైతు ఆశీర్వాద సభ నిదర్శనం. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రతి రైతు అండగా నిలవాలని వారు రైతులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతల్లో చూపించే కూటమి ప్రభుత్వం..ఎమ్మెల్యే అమిలినేని

- ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ గారు ప్రత్యేక దృష్టి సారించారు..
- ముఖ్యమంత్రి గారి చిత్రపటానికి పాలాభిషేకం చెసిన ఎమ్మెల్యే, అబ్జర్వర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు




**కళ్యాణదుర్గం, సి కే న్యూస్ జూన్ 26:** :మాటలు చెప్పి వాటిని విస్మరించే ప్రభుత్వం కాదని చెప్పకపోయినా చెతల్లి చూపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజావేదిక నందు రాష్ట్ర ప్రభుత్వం 2004 కంటే ముందు ఉద్యోగాలు పొందిన వారికి నేడు రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానం అమలు చేసినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞత సభను ఉపాధ్యాయులు ఏర్పాటు చెసారు..అక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీ పరిశీలకులు రామకృష్ణ ఉపాధ్యాయులు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేయడం జరిగింది..అనంతరం ఎమ్మెల్యే గారిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పాఠశాలలను నిర్వీర్యం చేసే 117 జీవో ఇవ్వడంతో అనేక ఇబ్బందులు పడ్డారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 117ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూశారని అంతే కాకుండా డీఎస్సీ నిర్వహించి ఏకంగా 16 వెలమందికి పైగా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు కల్పించారని తెలిపారు..జగన్ రెడ్డి ఎన్నికల సమయంలో కులాల మధ్య చిచ్చు పెట్టడం చేసి రాజకీయం చేయాలని చూస్తారని, ఎంతో మందికి చదువులు చెప్పే ఉపాధ్యాయులను బ్రాంది షాపుల ముందు కాపలా పెట్టిన ఘనుడు జగన్ అని, మన కళ్యాణదుర్గంలో రంగయ్య అనే వ్యక్తి నల్ల చొక్కా వేసుకుని అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నారు అంటూ తిరుగుతున్నారని, గత ప్రభుత్వాలి అసలు పేర్లు కూడా తెలియని నాశిరకమైన మధ్యాన్ని, కల్తీ మధ్యాన్ని అమ్మి ఆ సొమ్మంత తాడేపల్లి ప్యాలెస్ కు తరలించినప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడలేని రంగయ్య నేడు మద్యం స్కామ్ అంటూ డప్పుకొట్టుకుంటున్నారని, బెల్ట్ షాపులు పెట్టిందే వైసీపీ ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, వైసీపీ ప్రభుత్వం చేసిన అతి పెద్ద స్కామ్ మద్యం కుంభకోణం 3500 కోట్ల గురించి రాష్ట్రం మొత్తం చర్చిస్తుంటే అందులో మీ వైసీపీ నాయకులు అరెస్టులు జరిగి సిట్, ఈడీ అంటూ రోజుకు ఒకరు అరెస్టు చేస్తుంటే రంగయ్య ఇక్కడ తన ఇంచార్జ్ పదవి కోసం ఇక్కడ రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీటీపీ పథకం ఆశామాశి పథకం కాదని ఇప్పటికి పథకం పూర్తి చెసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, పథకం పూర్తి చేసి నీళ్లు ఇస్తే తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రమానాయుడు గారు, ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారి చిత్రపటాలు ప్రతి ఇంట్లో పెట్టుకుంటారని, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పుట్టినరోజు సందర్భంగా ఒక్క పిలుపుతో 7437 యూనిట్ల రక్తం ఇచ్చారు అంటే అర్థం చేసుకోవాలని, గత మంత్రి ఇక్కడ అనేక అరాచకాలు చేసి ఇక్కడి నుంచి తరలిపోయిందని ఆనాడు కనీసం ఒక్క మాట కూడా మాట్లాడకుండా కనీసం ఒక్క రోజు కూడా మీడియా ముందు మాట్లాడలేని రంగయ్య నేడు మాట్లాడటం విడ్డురమని అన్నారు..ఒక్కో ఉపాధ్యాయ కుటుంబానికి ఓపీఎస్ పథకం ద్వారా 3 కోట్ల వరకు లబ్ది చేకూరుతుందని ఇది నిజంగా వారి కుటుంబాలకు చాలా గొప్ప విషయమన్నారు.

# రైతన్న మీకోసం ఎవరికోసం బాబు !..

- రెండేళ్ళలో రైతుల కోసం ఏమి సాధించారు
- వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణా రెడ్డి

**పుట్టపర్తి, సి కే న్యూస్ , జూన్ 26:** :రైతన్న మీకోసం అనే కార్యక్రమం ఇంటింటికి వ్యవసాయ అధికారులు ను పంపి అవగాహన కార్యక్రమం చేపట్టడం రైతులను మోసగించడమేనని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణా రెడ్డి తెలిపారు.ఎలినో ప్రభావం నివారణ చర్యలు వర్షపాతం తగ్గుదల చర్యలు పంటలకు నీటిఎద్దడి ప్రత్యామ్నయం ఏపీ ఎయిమ్స్ ద్వారా ఆన్లైన్లో ఎరువుల పంపిణీ పంటల వైవిద్దీకరణ ఇందుకోసం వ్యవసాయ శాఖ సిబ్బంది ఉద్యానవన సిబ్బంది టీం లీడర్లుగా రైతుల ఇళ్లకు వెళ్లి ఈ అంశాలపై అవగాహన కల్పించాలని కార్యక్రమం పెట్టారు అయితే గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ప్రతి రైతు భరోసా కేంద్రానికి కావలసిన ఎరువులు మందులు సకాలంలో సరఫరా చేసేవారు ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ యాప్ ద్వారా రైతులు ఆన్లైన్లో బుక్ చేసుకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సకాలంలో ప్రభుత్వం వారు ఎరువులు సరఫరా చేయలేకపో తున్నారని తెలిపారు.ప్రత్యామ్నాయ పంటలుగా చిరుధాన్యాల పంటలను పండించాలని చెబుతున్నారు కనీసం ఇంతవరకు సబ్సిడీ చిరుధాన్యాలు కావలసినన్ని సప్లై చేయలేదు ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల ప్రత్యామ్నాయంగా పచ్చరొట్ట విత్తనాలు సప్లై చేస్తే ముఖ్యంగా ఉద్యాన పంటలు రైతులు వాడుకుంటారు ఇవి కూడా ఇంతవరకు సరఫరా చేయలేదు ఈ పరిస్థితులలోఏ విధంగా రైతులు పంటను పండిస్తారు మొక్కజొన్న రైతుకు మద్దతు ధర ఇవ్వలేదు పండించిన పంటను క్వింటాలకు 1500 1600 తో రైతులు దళారీలకు అమ్ముకున్నారు ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలు అని చెప్పి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. మీరు ఏ విధంగా చిరుధాన్యాలు వేయమని చెప్తారు జిల్లాలో ఖరీఫ్ పంటకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు 76 వేల క్వింటాళ్లు అవసరం కాగా ఇప్పటికీ కేవలం 15 వేల క్వింటాలు మాత్రమే సరఫరా చేశారు జిల్లా వ్యాప్తంగా కొన్ని ఆర్బీకే కేంద్రాలకు మాత్రమే సరుకులు చేశారు అవి కూడా నా శరకం విత్తనాలే కూటమి ప్రభుత్వానికి చెందిన మంత్రి ఎమ్మెల్యేలే నాసిరకం కాయలు అని చెప్పి ప్రత్యామ్నాయంగా మేలు రకం కాయలు సప్లై చేస్తామని చెప్పి ఇంతవరకు అతిగా తెలియదు అయితే ఇప్పటికే విత్తనం వేయడానికి అదును దాటిపోయినది గత వైసిపి ప్రభుత్వంలో సకాలంలో జూన్ మొదటి వారానికి ఆర్ బి కే లద్వారా సరఫరా చేసేవారు ఇక ఉద్యానవన పంటలకు వస్తే వైసీపీ ప్రభుత్వంలో తోతాపురి 15 నుండి 20రూపాయలు ధర పలికేది బెనిష ఇతర రకాలు 40 నుంచి 100 రూపాయలు వరకు పలికేది ఇప్పుడు మామిడి పంట దారుణంగా దెబ్బతిన్నది పండిన పంటకు గిట్టుబాటు లేదు ఈ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కానీ ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి కి పంటలపై కనీస అవగాహన కూడా లేదన్నారు. ఇటీవల మాట్లాడుతూ వరి పంట పండించొద్దండి మరి అన్నం ఎవరూ తినడం లేదు ప్రభుత్వం కూడా కొనదు కాబట్టి వరి పంట పెట్టద్దండని చెప్పడం ఇటువంటి మంత్రి ఉండడం ఈ రాష్ట్రానికి పట్టిన పెద్ద కర్మ ముఖ్యమంత్రి కూడా అన్నం తింటే క్యాన్సర్ వస్తుందని చెప్పి చెప్పడం ఎంతవరకు సమంజసం రైతులకు కావలసిన యూరియా సప్లై చేయలేక బ్లాక్ మార్కెట్లో రైతులు 500 బస్తా రూపాయలు కొనడం నిజం కాదా వ్యవసాయ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, గిట్టుబాటు ధరలు ప్రత్యామ్నాయ పంటల కు అవగాహన ఇటువంటి కార్యక్రమాలు చేయకుండా కేవలం అధికారులను బలి పశువులు చేస్తూ రైతుల దగ్గరికి పంపించడం ఎంతవరకు సమంజసం ఇటువంటి చర్యలు వల్ల వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం జరగడమే కాకుండా దీని ప్రభావం రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిపై కూడా పడుతుంది ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం మేల్కొని వ్యవసాయ రంగాన్ని కాపాడు వలసిందిగా కోరారు.

**సి కే న్యూస్** కొత్తగూడెం కార్పొరేషన్ 21 డివిజన్ నాయకులు గూడెం బూతు నెంబర్ 241 లో ఇంటింటి సర్వే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ఇంటింటి సమగ్ర ఓటర్ సర్వే కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి టీ పిసిసి పిలుపు మేరకు సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బత్తుల వీరయ్య గారు బీ ఆర్ ఎస్ నాయకులు చల్ది రవి కాంగ్రెస్ నాయకులు ఒడుగు నరసింహారావు దండు కృష్ణయ్య లింగం లక్ష్మయ్య ఉప్పునపల్లి వినీల్ పాండవుల సత్యనారాయణ గొలుసుల నరసింహారావు బూత్ ఆఫీసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు లిజై కాంగ్రెస్ జై పొంగులేటిలిబత్తుల వీరయ్య గారు మాట్లాడుతూ ఓటర్ లిస్టు సమగ్ర పరిశీలన జరుగుతున్న కాబట్టి ప్రతి ఒక్కరు కూడా మన బంధువులు మన ఇంటి పక్కన ఉన్నవాళ్లు ఏదైనా



ఊళ్ళకి పనికి వెళ్ళినట్లయితే వాళ్ళని పిలిపించి ఖచ్చితంగా వారి యొక్క ఓటు హక్కును పొందే విధంగా తెలియజేయండి లేకుంటే వాళ్లు భారతీయ పౌరులుగా అర్హత కోల్పోయే అవకాశం ఉంది అది ఏ రాజకీయ పార్టీ అయినా సరే అందరికీ ఓటు వచ్చే విధంగా ప్రయత్నం చేయగలరు ప్రజలందరికీ పిలుపునివ్వడం

# ఆదివాసుల హక్కుల దోపిడీపై 'తుడుం దెబ్బ' తీవ్ర హెచ్చరిక!

**లింగాల, దుబ్బగూడెంలో ఉధృతంగా సాగిన నిరసన కార్యక్రమం**

**లింగాల/దుబ్బగూడెం, జూన్ 25:**
లంబాడీలు, సుగాలీలు, బంజారాలు తాము ఆదివాసులమని చెప్పుకోవడాన్ని తుడుం దెబ్బ (ఆదివాసి హక్కుల పోరాట సమితి) తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ. శేఖర్ స్పష్టం చేశారు. గురువారం లింగాల, దుబ్బగూడెం గ్రామాల్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసుల పేరుతో గత 50 సంవత్సరాలుగా నిజమైన గిరిజనుల హక్కులను, ఉద్యోగ, విద్యా అవకాశాలను, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను లంబాడీలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ సుదీర్ఘ దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ సమాజం తలపెట్టిన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.బస్ యాత్రను అడ్డుకుంటాం..

ఆదివాసుల పేరుతో లంబాడీలు నిర్వహించతలపెట్టిన 'బస్ యాత్ర'ను ఖచ్చితంగా అడ్డుకుంటామని శేఖర్ హెచ్చరించారు. ఆదివాసుల హక్కులు, వారి సంస్కృతి, అస్తిత్వ పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, ఆదివాసి హక్కుల పోరాట యోధులు మరియు పెద్ద సంఖ్యలో ఆదివాసి ప్రజలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

నిరసనలో మార్మోగిన నినాదాలు:

ఆదివాసుల హక్కులను తక్షణమే కాపాడాలి!

ఆదివాసుల అస్తిత్వాన్ని, సంస్కృతిని రక్షించాలి!



ఆదివాసులపై జరుగుతున్న నిరసనలో మార్మోగిన నినాదాలు:

ఆదివాసుల హక్కులను తక్షణమే కాపాడాలి!

ఆదివాసుల అస్తిత్వాన్ని, సంస్కృతిని రక్షించాలి!

ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాలను, దోపిడీని అరికట్టాలి!

తుడుం దెబ్బ జిందాబాద్!

ఆదివాసుల ఐక్యత వర్ధిల్లాలి!

ఇట్లు,
కల్తీ. శేఖర్
జిల్లా ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ.

# అశోక్ గజపతిరాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వెంకటరావు





**సింహాచలంసి కే న్యూస్ జూన్ 26:**
శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం అనువంశిక ధర్మకర్త, దేవస్థానం చైర్మన్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు జన్మదినాన్ని పురస్కరించు కొని శుక్రవారం విజయనగరం లోని వారి అతిథి గృహంలో సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరఫున ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు గజపతిరాజు దంపతులకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించి, స్వామివారి ప్రసాదాలు సమర్పించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చిత్రపటాన్ని గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులకు జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి అనుగ్రహంతో వారు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని వేద పండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మధుపాడ సన్యాసిరావు, కరక దేముడు, నీటిపల్లి మహేష్, పెద్దిశెట్టి ఉషశ్రీ, లలిత జ్యోతి, చలమూరి భారతి శ్రీనివాస్, బండ్ల ధరణిరామ్, వెంపడపు అన్నపూర్ణ రమణ, సుసరపు గణపతిరావు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా బోకం స్వామి నాయుడు హాజరై గవర్నర్ దంపతులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక ఆధ్యాత్మికత, సంప్రదాయం, మర్యాదల సమ్మేళనంగా అత్యంత ఘనంగా నిర్వహించబడగా, గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు నాయకత్వంలో సింహాచలం దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని, వరాహ లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ వారికి లభించాలని అందరూ ఆకాంక్షించారు.

# నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం .

**121 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 15 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత**

**పెనుకొండ, సి కే న్యూస్ జూన్ 26:**నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల్లో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు.పెనుకొండ నియోజకవర్గానికి చెందిన 121 మంది లబ్దిదారులకు రూ.1.15 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి సవిత తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య చికిత్సల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం వారి పక్షాన నిలబడి అవసరమైన సహాయాన్ని అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు. పెనుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, సంక్షేమ పాలన ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,



అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నాలుగునెలల్లో వారణాసి పూర్తిచేస్తా

ఎట్టకేలకు మహేశ్ బాబు అభిమానులకు రాజమౌళి నుంచి గుడ్‌న్యూస్ వచ్చేసింది. 'వారణాసి' షూటింగ్ మరో నాలుగు నెలల్లో పూర్తవుతుందన్నది రాజమౌళి ప్రకటన. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో -విజువల్ వండర్‌గా ఉండబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణ పూర్తైనట్టు వెల్లడించారు. ఫ్రాన్స్‌లో జరిగిన అన్నీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్స్‌లో పాల్గొన్న రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. "వారణాసిలో ముఖ్యమైన భాగాలను పూర్తిచేశాం. యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం కథను అనుసంధానించే చిన్న చిన్న సన్నివేశాల షూట్ నడుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది అన్నారు. సినిమాను ఐమాక్స్ ఫార్మాట్లో రూపొందించడంపై మాట్లాడుతూ.. ఈ కథ ఐమాక్స్ అయితే అద్భుతంగా ఉంటుందని మొదటే అనుకున్నట్టు చెప్పారు. అయితే, ఈ ఫార్మాట్ కోసం మాత్రం 'వారణాసి' కథలో మార్పులు చేయలేదని, చిన్న చిన్న సర్దుబాట్లు చేశామన్నారు. "మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్లో షూట్ చేయడానికి అలవాటుపడ్డాయి.

నాకు కూడా అది ఇష్టమే. అయితే, మొదటినుంచి మేము అనుకున్నది ఏంటంటే, అటు ఐమ్యాక్స్, ఇటు సినిమా స్కోప్‌నకు సరిపోయేలా సన్నివేశాలను ఫ్రేమ్ చేయాలనుకున్నాం. అదే అనోమార్ఫిక్ ఫ్రేమింగ్ (సినిమా ప్రదర్శితమయ్యే స్క్రీన్స్‌కు అనుగుణంగా ఇమేజ్/ వీడియో క్వాలిటీ దెబ్బతినకుండా పెద్దదిగా చేయడం). దీంతో తొలిరోజుల్లో కొన్ని సర్దుబాట్లు చేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ఏది ఎలా చేయాలో మాకు అర్థమైంది. దీంతో పని సులభమైంది" అని జక్కన్న చెప్పుకొచ్చారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో కుంభ పాత్రలో నటించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఇటీవల ఈ సినిమా గురించి మాట్లాడుతూ అంచనాలు పెంచేశారు. రాజమౌళి కొన్ని సన్నివేశాల కోసం ఏకంగా 90 టేక్స్ తీసుకున్నారని తెలిపారు.

## అలాంటి సమస్యలేవీ లేవు



నటుడు విజయ్ దేవరకొండకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ ప్రచారమవుతోంది. 'రణబాలి' సెట్స్‌లో 5 కారవాన్లు కావాలని కోరారని, అసిస్టెంట్లు కూడా ఎక్కువమంది ఉండాలని ఆయన డిమాండ్ చేశారన్నది కథనాల సారాంశం. దీనిని ఖండిస్తూ విజయ్ టీమ్ ప్రకటన విడుదల చేయగా.. తాజాగా ఈ అంశంపై నిర్మాత రవి స్పందించారు. అవి పూర్తిగా నిరాధారమైనవని ప్రకటించారు. షూటింగ్ సమయంలో అలాంటి సమస్యలేవీ రాలేదని స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ తన పనిపై అంకితభావంతో ఉంటారని ప్రశంసించారు. ఇలాంటి వార్తలను ప్రచారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయ్ టీమ్ హెచ్చరించింది. ఇక రణబాలి విషయానికొస్తే.. విజయ్ దేవరకొండ-రష్మిక ప్రధానపాత్రల్లో రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. 1854-1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సినిమా. 90శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమాను సెప్టెంబరు 11న విడుదల చేసేందుకు అన్ని పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి.

## జైలర్-2లో హృతిక్ క్యామియో..

'జైలర్-2' షూటింగ్ తుది దశకు చేరుకున్నట్లు సినీవర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమాలో కీలకమైన స్పెషల్ క్యామియో పాత్ర కోసం దేశవ్యాప్తంగా పలువురు స్టార్ హీరోలను సంప్రదించినట్టు ప్రచారం జరుగుతోంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ప్రత్యేక పాత్రను బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ పోషిస్తున్నారనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే ఆయనపై కొన్ని సోలో సన్నివేశాలు చిత్రీకరించినట్టు సమాచారం. రజినీకాంత్‌తో కలిసి హృతిక్ పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని, అవి కూడా త్వరలో పూర్తికానున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల రజినీకాంత్ నటించిన 'కూలీ' చిత్రంలో బాలీవుడ్ స్టార్ అమీర్‌ఖాన్ ప్రత్యేక పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. అదే తరహాలో 'జైలర్ 2'లో హృతిక్ రోషన్ పాత్ర కూడా కీలకంగా ఉండబోతుందనే ప్రచారం జరుగుతోంది. అయితే 'కూలీ'లో అమీర్ ఖాన్ పాత్రకు మిశ్రమ స్పందన రావడంతో, 'జైలర్-2'లో హృతిక్ రోషన్ పాత్రను దర్శకుడు నెల్సన్ ఎంత ప్రభావవంతంగా డిజైన్ చేశారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## సామ్స్.. గ్రాండ్ కంబ్యాక్


సుదీర్ఘ విరామం తర్వాత తెరపై మళ్లీ కనిపించిన స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. తన కంబ్యాక్ చిత్రం 'మా ఇంటి బంగారం'తో ప్రేక్షకుల హృదయాలు గెలుచుకుంది. దర్శకురాలు బీవీ నందినిరెడ్డి తెరకెక్కించిన ఫీమేల్ ఓరియెంటెడ్ యాక్షన్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద విజయపతాక ఎగురవేస్తోంది. 1990ల నాటి నేపథ్యంలో సాగే చిత్రంలో సమంత 'స్వర్ణ' పాత్రలో మెప్పించింది. మిస్టీరియస్ గతాన్ని దాచుకుని, ఒక సంప్రదాయ ఉమ్మడి కుటుంబంలోని యువ డాక్టర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకునే యువతి స్వర్ణ. పెళ్లి తర్వాత కుటుంబాన్ని ఒప్పించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు, వెంటాడే గతం, కుటుంబంలో చోటుచేసుకునే నాటకీయ పరిణామాలు.. ఇవన్నీ కలిసి కథను ఆసక్తికరంగా నడిపిస్తాయి. సినిమా మొత్తంలో సమంత నటనే కేంద్రబిందువు. భావోద్వేగాలు, ఇంటెన్స్ ఎమోషన్స్, యాక్షన్ సన్నివేశాలు.. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఆమె తన ప్రతిభను చూపించింది. సినీ విశ్లేషకులు, ప్రేక్షకులు ఒకే గొంతుతో ఆమె నటనను ప్రశంసిస్తున్నారు. ఈ చిత్రంతో సమంత నటిగా మళ్లీ తనస్థాయిని నిరూపించుకుంది. చిత్రంలో సమంత కేవలం నటిగా మాత్రమే కాదు -నిర్మాతగానూ భాగస్వామి. సాధారణంగా ఒక్కో సినిమాకు రూ.8 కోట్ల వరకు పారితోషికం తీసుకునే ఆమె, ఈ ప్రాజెక్ట్‌లో నిర్మాతగా ప్రవేశించడంతో డబుల్ బెనిఫిట్ లభించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. విడుదలకు ముందే ప్రీ-రిలీజ్ బిజినెస్ ద్వారా నిర్మాణ వ్యయం దాదాపు రికవరీ అయింది. థియేట్రికల్, డిజిటల్, శాటిలైట్ హక్కుల ద్వారా మంచి ఆదాయం వస్తుందని ట్రేడ్ వర్గాలు చెప్తున్నాయి. ఆరోగ్య సమస్యల కారణంగా కొంతకాలం సినిమాలకు దూరమైన సమంత, 'మా ఇంటి బంగారం'తో అద్భుతమైన కంబ్యాక్ ఇచ్చింది. నటిగా, నిర్మాతగా ఒకేసారి విజయం సాధించడం ఆమె కెరీర్‌లో మరో మైలురాయి. ముందు ముందు మరిన్ని విజయాలు ఆమె సొంతమవుతాయని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



## హాట్ స్టార్!




## "విషాన్ని పండిస్తున్నాం"



కథానాయిక కాజల్ కీలక పాత్రలో చెట్టన్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'ది ఇండియా స్టోరీ'. శ్రేయాస్ తల్పాడే, త్రిష శారద, మురళీశర్మ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న థియేటర్స్‌కు రానుంది. ఈ సందర్భంగా శుక్రవారం టీజర్ విడుదలైంది. మన వంటింట్లో వాడే నిత్యావసర సరుకుల నుంచి పిల్లలు తాగే పాల వరకూ ప్రతిదీ కల్తీనే. ఇప్పుడిదే అంశాన్ని 'ది ఇండియా స్టోరీ' ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పురుగు మందులను వినియోగించడం వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయి? కల్తీ ఆహార సమస్య ఎంతమంది ప్రాణాలను బలితీసుకుంటుందనే అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. కాజల్ ఇందులో న్యాయవాదిగా కనిపించనున్నారు.




## ధర్మన్‌పై దర్శకుడి క్లారిటీ

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా యూనివర్సల్ హీరో కమల్‌హాసన్ నిర్మాతగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ ప్రాజెక్ట్ "ధర్మన్". పోస్టర్స్‌తోనే క్రేజీ హైప్‌ని సెట్ చేసుకున్న సినిమా కోసం ఓ రూమర్ సోషల్ మీడియాలో కోలీవుడ్‌లో వైరల్‌గా మారింది. ధర్మన్‌ని పాపులర్ ఓటీటీ సిరీస్ ది గుడ్ డాక్టర్ లైన్‌తో ఉంటుంది అని స్ప్రెడ్ చేసారు. కానీ దర్శకుడు ఫైనల్‌గా దీనిపై క్లారిటీ ఇచ్చేసారు. ఈ సినిమాపై వస్తున్న వార్తలు ఫేక్ అని కొట్టిపారేశారు. సో ఫ్యాన్స్‌కి ఈ విషయంలో ఓ క్లారిటీ వచ్చేసినట్టేనని చెప్పాలి. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తుండగా షూట్ ప్రస్తుతం షురూ కానుంది. అలాగే రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ బ్యానర్‌పై కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్‌లు నిర్మాణం వహిస్తున్నారు.

## ఓటీటీకి మరాఠీ బ్లాక్‌బస్టర్

మరాఠీ చిత్ర పరిశ్రమలో భారీ వసూళ్లతో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన చారిత్రక చిత్రం 'రాజా శివాజీ' ఓటీటీ ప్రియుల ముందుకు వచ్చేసింది. థియేటర్లలో రూ.110 కోట్లకు పైగా కలెక్షన్లతో సంచలనం సృష్టించిన సినిమా, ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో డిజిటల్ స్ట్రీమింగ్ అవుతోంది. జూన్ 26 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో మరాఠీ, హిందీ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. మరాఠీ, బాలీవుడ్ స్టార్ హీరో రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రలో నటించడమే కాకుండా, ఈ చిత్రానికి ఆయనే స్వయంగా దర్శకత్వం వహించారు. రితేష్ భార్య జెనీలియా దేశ్‌ముఖ్ సాయిబాయి పాత్రలో కనిపించడంతో పాటు ఈ సినిమాను నిర్మించారు. వీరితోపాటు సంజయ్ దత్ అఫ్జల్ ఖాన్‌గా, అభిషేక్ బచ్చన్ సంభాజీ భోసలేగా, విద్యా బాలన్, ఫర్దీన్‌ఖాన్ వంటి స్టార్ నటులు ముఖ్య పాత్రల్లో కనిపించారు. సల్మాన్ ఖాన్ కూడా ఒక ప్రత్యేక అతిథి పాత్రలో మెరిశారు. గ్రాండ్ విజువల్స్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌లతో ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని తెరపై ఆవిష్కరించిన ఈ చిత్రం థియేటర్ల తర్వాత ఇప్పుడు ఓటీటీలోనూ సందడి చేస్తోంది.

